# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 02.04.2025 | 24 క్యారెట్లు 88,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:161

www.vishalabharati.com




# సన్న బియ్యం సంబురం

- రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- ఇది చరిత్రలో నిలిచిపోయే పథకం
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రేషన్‌కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ జిల్లా మినహా రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైంది. ఇన్నాళ్లు దొడ్డు బియ్యం పంపిణీ చేయగా ఆ స్థానంలో సన్నబియ్యం ఇస్తున్నారు. మంగళవారం చౌకధరల దుకాణాల దగ్గర రేషన్‌కార్డుదారులు బారులుదీరారు. 8 గంటలకు పంపిణీ ప్రారంభమైంది. కార్డుల్లో లబ్ధిదారుల సంఖ్యను బట్టి ఆరేసి కిలోల చొప్పున డీలర్లు ఇచ్చారు. ఇన్నాళ్లు ఇచ్చిన దొడ్డుబియ్యాన్ని అనాసక్తిగా తీసుకున్న రేషన్‌కార్డుదారులు సన్నబియ్యాన్ని మురిపెంగా

..మిగతా 2 లో

# 400 ఎకరాలు సర్కారువే



- వాటిపై పూర్తి చట్టబద్ధమైన హక్కులు మాకే
- గత పాలకుల దుష్ప్రచారంతోనే భూ వివాదం
- యూనివర్సిటీ ఇంచు భూమినీ ప్రభుత్వం గుంజుకోలేదు
- కొంతమంది కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- బీఆర్ఎస్ హయాంలో ఆ భూములపై కుట్ర
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వర్సిటీ భూములకు టైటిల్ డీడ్ యోచన
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- మంత్రులు, పర్యావరణవేత్తలతో సీఎం సమీక్ష
- అడవి అనగల అర్హతలన్నీ ఆ భూములకున్నాయి
- యథాతథంగా ఉంచాలి: హెచ్‌సీయూ, పర్యావరణవేత్తలు

"కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఈ సందర్భంగా ఆ భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని ప్రభుత్వం వాదనలు వినిపించింది. మరోవైపు, అడవి అనగల అన్ని అర్హతలు ఆ ప్రాంతానికి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ స్థలాన్ని ఉండనివ్వాలని హెచ్‌సీయూ అధికారులు, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. అయితే, భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసిన ప్రభుత్వం.. తమ అభీష్టం మేరకే ముందుకు వెళతామన్న విషయమై ఎలాంటి స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**బీఆర్ఎస్ దుష్ప్రచారం : భట్టి**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) నుంచి భూములను లాక్కొని రాష్ట్ర ప్రభుత్వం అక్కడ ఏవో వెంచర్లు, ప్లాట్లు వేసి అమ్ముకునేందుకు ప్రయత్నాలు చేస్తోందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష తర్వాత మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు,

..మిగతా 2 లో

# హెచ్‌సీయూ భూముల విక్రయాన్ని అడ్డుకోండి

- జీవవైవిధ్యం, పర్యావరణానికి తీవ్ర నష్టం
- కేంద్ర మంత్రులకు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీల వినతి
- ఢిల్లీకి కప్పం కట్టేందుకు భూముల అమ్మకం
- రూ.40వేల కోట్లలో రాహుల్‌కు కమీషన్లు
- అది నిజం కాకపోతే తక్షణం వేలాన్ని నిలిపివేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి దక్కాల్సిన 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములను విక్రయించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని బీజేపీ ఎంపీల బృందం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి భూపేందర్‌యాదవ్‌లను కోరింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

..మిగతా 2 లో

# అత్యాచార నిందితులకు కఠిన శిక్షలు

- నాగర్‌కర్నూల్, హైదరాబాద్‌లో జరిగిన రేప్‌లను తీవ్రంగా పరిగణిస్తున్నాం
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేట, హైదరాబాద్‌లో జరిగిన అత్యాచార ఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. లైంగిక దాడి

..మిగతా 2 లో


# విధ్వంసమే కాంగ్రెస్ ఎజెండా

- ఇది ప్రజాపాలన కాదు.. హింసించే పాలన
- నోరులేని మూగజీవాలపై బుల్డోజర్లు
- విలువైన భూములపై వికృత క్రీడ
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఆగ్రహం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో ఉన్నది ప్రజాపాలన కాదని..ప్రజలను హింసించే పాలన

..మిగతా 3 లో



# నేడే హస్తినలో బీసీల పోరుగర్జన

- 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి
- బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు

..మిగతా 2 లో



# ఒక్క రోజుల్లో 3.5 లక్షల కోట్లు గోవింద

- కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు
- కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజే నష్టాలు
- 1,390 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్
- 354 పాయింట్లుపడిపోయిన నిఫ్టీ
- 2020 తర్వాత ఇదే తొలిసారి

..మిగతా 3 లో

# నేడు లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు

- తొలుత చర్చ.. అనంతరం ఓటింగ్
- గురువారం రాజ్యసభకు బిల్లు
- పార్టీ ఎంపీలకు విప్ జారీ చేసిన అధికార, విపక్షాలు



**విశాలభారతి, నేషనల్‌బ్యూరో:** వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లుపై బుధవారం లోక్‌సభలో వాడీవేడీ చర్చ జరగనుంది. ఈ బిల్లును ఆమోదింపజేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉండగా విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. చర్చ అనంతరం బిల్లు ఆమోదం కోసం ఓటింగ్ జరగనుంది. దీంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే పక్షాలు, ప్రతిపక్ష ఇండియా కూటమిలోని ప్రధాన పార్టీలు తమ ఎంపీలు అందరికీ విప్ జారీ చేశాయి. వక్ఫ్ బిల్లుపై పార్టీ వైఖరికి కట్టుబడి ఉండాలని సూచించాయి. లోక్‌సభ ఆమోదం తర్వాత బిల్లు గురువారం రాజ్యసభకు వెళ్లనుంది. ఈ బిల్లుపై చర్చకు ఎగువ సభలో 8 గంటల సమయాన్ని కేటాయించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన మంగళవారం జరిగిన సభా కార్యకలాపాల సలహా కమిటీ (బీఏసీ) భేటీలో ప్రధాన పార్టీల నేతలు పాల్గొన్నారు. వక్ఫ్ (సవరణ) బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయిస్తానని సభాపతి తెలుపగా విపక్షాలు 12 గంటల సమయం కోరాయి. ఈ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమే కాకుండా ముస్లింల ప్రయోజనాలకూ విఘాతమంటూ విపక్షాలు గట్టిగా వ్యతిరేకించాయి. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు జీరో అవర్ ముగిసిన తర్వాత వక్ఫ్ (సవరణ) బిల్లును సభ ముందు ఉంచుతామని, చర్చ తర్వాత ఆమోదం కోరతామని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.

# రైతుల కళ్లల్లో కన్నీళ్లే..



- కాంగ్రెస్‌ది వింత పాలన
- ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదు..
- ఇబ్బందుల్లో అన్ని వర్గాల ప్రజలు
- 10 లక్షల మందితో వరంగల్‌లో భారీ సభ
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేనిదని కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని, రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో చివరికి కన్నీళ్లే మిగిలాయని కేసీఆర్ ఆరోపించారు. మంగళవారం (ఏప్రిల్ 01) రోజున ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో

..మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
02.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## బాణాసంచా గోదాంలో పేలుడు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బనస్కంతా జిల్లాలోని ఓ బాణసంచా గోదాంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 21కి పెరగ్గా.. ఆరుగురికి గాయాలైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ పేలుడు ధాటికి కూలిన భవన శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. బనస్కంతా జిల్లా కేంద్రానికి 30 కి.మీల దూరంలోని దీసా పారిశ్రామిక ప్రాంతంలోని గోదాములో మంగళవారం ఉదయం 9.45గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. మృతులు మధ్యప్రదేశ్‌లోని హర్దా, దెవాస్ జిల్లాలకు చెందినవారిగా గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ తెలిపారు.

# రైతుల కళ్లల్లో కన్నీళ్లే..

మొదటి పేజీ తరువాయి



ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో సమావేశమైన కేసీఆర్.. రాష్ట్రంలోని రైతుల సమస్యలపై చర్చించారు. వ్యవసాయానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా.. రైతులను ఇబ్బందుల్లో నెట్టేసిన ప్రభుత్వ వైఖరిని గులాబీ బాస్ తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయని కేసీఆర్ ఆరోపించారు.

రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెంది ఉన్నారని.. ఇప్పుడు ప్రజలు బీఆర్ఎస్ వైపు ఆశగా ఎదురుచూస్తున్నారని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని కేసీఆర్ సూచించారు. ఏప్రిల్ 27వ తేదీన జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై నేతలకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. బుధవారం (ఏప్రిల్ 02) మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో సభ ప్రాంగణానికి భూమి పూజ చేయాలని నేతలకు కేసీఆర్ సూచించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం తెలంగాణ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, ఈ సభ రాష్ట్ర రాజకీయాలకు కీలకమైన మలుపునిస్తుందని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ సభలో ప్రజల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలివస్తారని, సభ విజయవంతం అయ్యేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు. అలాగే, వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేయాలని కేసీఆర్ నిర్ణయించారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం అనివార్యమని, ఇందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని గులాబీ బాస్ సూచించారు.

# అత్యాచార నిందితులకు కఠిన శిక్షలు

మొదటి పేజీ తరువాయి



ఘటనలను ఉపేక్షించేది లేదని, నిందితులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ పేట, హైదరాబాద్ లైంగిక దాడుల ఘటనలపై స్పందిస్తూ, లైంగిక దాడులతో సంబంధం ఉన్న నిందితులందరినీ గంటల వ్యవధిలోనే అరెస్టు చేశామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీ శిఖా గోయల్, హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు సివి ఆనంద్, సుధీర్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ లతో టెలిఫోన్లో మంత్రి ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు పురోగతి వివరాలు, బాధితుల ఆరోగ్య పరిస్థితులను అధికారులు మంత్రి సీతక్కకు వివరించారు. బాధితులకు అన్ని రకాల సహాయం చేయడంతో పాటు, నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ పేట, హైదరాబాద్ లైంగిక దాడుల నిందితుల విషయంలో ఘటన వెలుగులోకి వచ్చిన వెనువెంటనే స్పందించామన్నారు. బాధితులకు అండగా నిలిచామని, తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సఖి సెంటర్ సంరక్షణలో బాధితులను సంరక్షిస్తున్నామని తెలిపారు. వారి బాగోగులు అన్నింటిని ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. లైంగిక దాడి ఘటనకు మత్తు పదార్థాలూ కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల కట్టడికి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గస్తీ పెంచాలని పోలీస్ శాఖను కోరినట్లు తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# నేడే హస్తినలో బీసీల పోరుగర్జన

- **42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి**
- **బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు**
- **హాజరు కానున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, అఖిలేశ్ యాదవ్, కనిమొళి, అసదుద్దీన్**
- **బీసీల ధర్నాకు బీజేపీ, బీఆర్ఎస్ దూరం**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను పార్లమెంట్ ఆమోదించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీ సంఘాలు పోరుకు సిద్ధమయ్యాయి. న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 'బీసీల పోరుగర్జన, మహాధర్నా' కార్యక్రమాన్ని బుధవారం చేపడుతున్నాయి. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, 29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు రాష్ట్ర మంత్రులు మంగళవారం రాత్రే ఢిల్లీ చేరుకున్నారు. మరోవైపు ఈ మహాధర్నాను జయప్రదం చేసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి 1500 మంది బీసీ నేతలతో సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన ప్రత్యేక రైలు మంగళవారమే ఢిల్లీ చేరుకుంది. ఇక, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఢిల్లీలో పలువురు నేతలను కలిసి ధర్నాకు ఆహ్వానించారు. కాగా, బీసీ రిజర్వేషన్లపై బీజేపీ తీరు గల్లీలో ఒకలా, ఢిల్లీలో మరోలా ఉందని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.

**బీసీల ధర్నాకు బీజేపీ, బీఆర్ఎస్ దూరం**

బీసీ పోరుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు దూరంగా ఉంటున్నారు. అదే విధంగా బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన బీజేపీ కూడా ఈ ఆందోళనలో పాల్గొనకపోవడం గమనార్హం. సాక్షాత్తూ బీసీ సంఘాల నేతలు స్వయంగా వెళ్లి ఈ రెండు పార్టీల నేతలను కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. అయినీ ఈ రెండు పార్టీల నేతల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. స్థానిక ఎన్నికలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన రెండు బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతల తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# సన్న బియ్యం సంబురం

మొదటి పేజీ తరువాయి





అందుకున్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకమని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నల్లగొండ జిల్లా, కనగల్ మండలం, జి.యడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.

గత సర్కారు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..

గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏండ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పీజీ కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్.ఎల్.బి.సిని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని, ఎస్.ఎల్.బి.సీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని, సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు.

**నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం..**

కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని, అన్ని గ్రామాలలో డ్రైన్లు, రోడ్లు వేయి స్తున్నామని, ప్రతి గ్రామంలో డ్రైన్లు వేశాకే రోడ్లు వేస్తున్నామని చెప్పారు. జి.యడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని, ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువత దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని, ఇందిరమ్మ ఇండ్లకు పేదలను గుర్తించాలని ఆయన కోరారు. కనగల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందని, పిల్లల్ని బాగా చదివించాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఎడవల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 7న బక్కతాయికుంట, నర్సింగ్ భట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకు స్థాపన చేస్తున్నామని ఆయన తెలిపారు.

### సన్న ధాన్యాన్ని పండించాలి..

**సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డుదారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పాఠశాల,హాస్టల్ విద్యార్థులు, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు. సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు. సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని, బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని చెప్పారు. అంతకు ముందు మంత్రి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక 28 లక్షల రూపాయలతో నిర్మించనున్న మూడు సీసీ రోడ్ల పనులకు, 3 కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 7 నూతన గ్రామీణ రహదారుల పనులకు, 70 లక్షల రూపాయలతో చేపట్టే ఒక రోడ్డు నిర్వహణ పనులకు, మరో 20 లక్షల రూపాయల వ్యయంతో డిఎంఎఫ్టీ కింద చేపట్టనున్న ఒక పనికి శంకుస్థాపన చేశారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి, నల్లగొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఇన్‌చార్జ్ డీఎస్ ఓ హరీష్ , డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎండీ ఛాయాదేవి, డీసీఓ పత్యా నాయక్,, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.**

# 400 ఎకరాలు సర్కారువే



మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లతో కలిసి సచివాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, భూమికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. అబద్ధాల మీదే బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూముల వ్యవహారంలో దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తెచ్చుకోవాలని గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రయత్నాలు చేయలేదని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ఆ భూములు వెనక్కి తెచ్చామని అన్నారు. ఈ 400 ఎకరాలు విశ్వవిద్యాలయం పరిధిలోనే ఉందని హెచ్‌సీయూ భావించిందని, కానీ ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హయాంలో ఆ భూమిని ప్రభుత్వం తీసుకొని, ప్రైవేటు సంస్థకు బదలాయించిందని తెలిపారు. బదులుగా విశ్వవిద్యాలయాన్ని ఆనుకొని ఉన్న 397 ఎకరాలను హెచ్‌సీయూకు కేటాయించారని తెలిపారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ రికార్డులు, యాజమాన్యాలు చేసిన సంతకాలతో ఆధారాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ప్రజలకు, విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఈ విషయం తెలియాల్సి ఉందని ఆయన అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు కావాలని దుష్ప్రచారం చేస్తూ ప్రజలను, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆరోపించారు. ప్రైవేటు సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపును 2006లో నాటి ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. దీనిపై ఆ ప్రైవేటు సంస్థ హైకోర్టుకు వెళ్లిందని, కానీ అది ప్రజల ఆస్తి కాబట్టి నాటి నుంచి పోరాడుతూ వస్తున్నామని అన్నారు. ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగిందని, కానీ ఈ భూముల వ్యవహారాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ భూముల వ్యవహారంపై కోర్టులో పోరాడి, వెనక్కి తెచ్చుకున్నామని చెప్పారు. ఈ 400 ఎకరాలను కాపాడి అక్కడ కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా ఒక కార్యాచరణను రూపొందించి ముందుకు సాగుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. 400 ఎకరాలు సాధించడం ఈ ప్రభుత్వ విజయమని, తెలంగాణ ప్రజల విజయమని ఆయన వ్యాఖ్యానించారు.

**తప్పుడు వీడియోలు సృష్టిస్తున్నారు: పొంగులేటి**

కంచ గచ్చిబౌలి భూమిపై నాలుగైదు రోజులుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఫెవికాల్ బంధాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్‌కు ఈ భూమిని కాపాడాలన్న ఆలోచన రాలేదని విమర్శించారు. భూమిని వారి సంస్థలకు అప్పగించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇప్పుడు పర్యావరణం గురించి మాట్లాడుతున్నారని, అప్పట్లో హైరైజ్ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చినప్పుడు పక్షులు, జంతువుల గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. జంతువులు చనిపోయినట్లు తప్పుడు వీడియోలు సృష్టిస్తున్నారని, ఇది నీచాతి నీచమైన ప్రచారమని తప్పుబట్టారు. ఇప్పటి వరకు వర్సిటీలో పక్షులు, జంతువులు చనిపోయినట్లు చిన్న ఘటన కూడా చోటు చేసుకోలేదన్నారు. వర్సిటీకి ఎంత భూమి ఉంటే... అంత భూమికి టైటిల్ డీడ్ ఇవ్వాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

### వర్సిటీ భూమిలో ఇంచు కూడా తీసుకోలేదు: శ్రీధర్‌బాబు

**కంచ గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తమ స్వార్థ రాజకీయాల కోసం అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. వర్సిటీకి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం కబ్జా చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఎకరంపై కూడా వర్సిటీకి చట్టబద్ధ హక్కులు లేవని, ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నారని తెలిపారు. కానీ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదని, ఇప్పుడేమో పని గట్టుకుని తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. వారం రోజుల కిందట వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌తో తాము ప్రత్యేకంగా సమావేశమయ్యామని, వారి విజ్ఞప్తి మేరకు దాదాపు 1500 ఎకరాల యూనివర్సిటీ భూములపై చట్టబద్ధ హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నామని వెల్లడించారు.**



## హెచ్‌సీయూ భూముల విక్రయాన్ని అడ్డుకోండి

మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, గోడం నగేశ్‌లు మంగళవారం ఇక్కడ పార్లమెంటులో వారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. "విశిష్టమైన రాళ్లు, జీవవైవిధ్యం, పచ్చదనం ఉన్న ఆ 400 ఎకరాలు హైదరాబాద్‌లో పర్యావరణ సమతౌల్యానికి ఎంతో ఉపయోగపడుతోంది. కేంద్ర ప్రభుత్వం ఈ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి" అని కోరారు. తర్వాత ఇక్కడ తెలంగాణ భవన్‌లో విలేకరులతో వారు మాట్లాడుతూ.. ఢిల్లీ పెద్దలకు కప్పం కట్టడానికే సీఎం రేవంత్‌రెడ్డి హెచ్‌సీయూ భూములను వేలం వేస్తున్నారని ఆరోపించారు. ఈ 400 ఎకరాల విక్రయంతో వచ్చే రూ.40 వేల కోట్లలో రాహుల్‌గాంధీకి కమీషన్ లేకపోతే తక్షణం వేలాన్ని నిలిపివేయించాలని డిమాండ్ చేశారు. ఈ భూములకు సంబంధించి 'వట' ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌లో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని బండి సంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం చదును పేరుతో కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందని పేర్కొన్నారు.

## హెచ్ సి యు భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలి



ఆర్మూర్,విశాలభారతి:

హెచ్ సి యు భూముల వేలాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మంగళవారం తన వ్యక్తిగత ఎక్స్ అకౌంటు ద్వారా తెలిపారు. వేల వన్యప్రాణుల జీవనాన్ని అగమ్యగోచరంగా చేస్తున్న ఈ ప్రభుత్వం పునరాలోచనచేయాలని విన్నపం చేస్తున్నట్టు కోరారు. సేవ్ హెచ్ సి యు అంటూ పోస్ట్ చేశారు భూముల వేలాన్ని ఉపసంహరించుకొని పక్షంలో హెచ్ సి యు విద్యార్థులతో కలిసి దీక్షకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.





# ఉద్యోగిని వసుంధరను సన్మానించిన ముత్యాల

బాల్కొండ,విశాలభారతి:

భీమ్‌గల్ మండలం ఎస్టి సెల్ అధ్యక్షుడు పర్స అనంత రావ్ కూతురైన వసుంధరకు ఇండియన్ బ్యాంక్ లో ఉద్యోగం రావడం జరిగింది.ఈ సందర్భంగ మంగళవారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వారి ఇంటికి వెళ్లి ఆమెను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీలో మెజారిటీ క్రెడిట్ కేంద్రానిదే

- బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

విశాలభారతి,ఎల్కతుర్తి:

సన్న బియ్యం పంపిణీలో మెజారిటీ క్రెడిట్ కేంద్రానిదేనని ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఉగాది తర్వాత ప్రజలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీలో ఎవరి క్రెడిట్ ఎంతనే విషయం చెప్పకపోవడం దారుణం అన్నారు. సొమ్ము ఒకడిది సోకొకరిదిల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ముందు తమ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలు పెట్టి తమ పార్టీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలచే పంపిణీ జరపడం ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. సన్నబియ్యం పంపిణీలో పథకంలో ఒక కిలో బియ్యంకు 40 రూపాయల ఖర్చు కేంద్రం భరించగా 10 రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి భారం పడుతుందని తెలిపారు. అసలు కరోనా నుండి కేంద్ర ప్రభుత్వమే గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రజలకు అన్ని విధాల సహకారంతో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం వచ్చేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం అందించడం జరిగిందని మర్చిపోవద్దు కనీసం రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం సహాయశాఖ మంత్రి బండి సంజయ్ ఫోటోలు పెట్టకపోగా రాజకీయ కోణంలో రేషన్ షాప్ లో వారి పార్టీ కి సంబంధించిన వ్యక్తులచే బియ్యం పంపిణీ చేయడాన్ని గమనిస్తూ జిల్లా కలెక్టర్ కచ్చితంగా రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన కచ్చితంగా నిలదీస్తామని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు. తక్షణమే రేషన్ షాపులో ప్రధానమంత్రి మోడీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటోలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి.సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య . ముశ్కె వెంకటేష్ యాదవ్. జనగాని కిష్టయ్య. ఆడెపు శ్రీ వర్ధన్. చిదురల వెంకటేష్.నాంపల్లి అశోక్. కోడం రమేష్. ఎర్రగొల్ల రాజు ..తోట మల్లయ్య .అల్లి కుమారస్వామి .ఠాగూర్ శ్యాంసింగ్. వేల్పుల శ్రీనివాస్.బొక్కలపాటి కుమార్. తదితరులు పాల్గొన్నారు



# అంత్యక్రియల కొరకు ఆర్థిక సహాయం

- అందజేసిన ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ,విశాలభారతి:

బాల్కొండ మండల కేంద్రంలోని పోచమ్మ గల్లికి చెందిన చిక్యాల సన్ని గత కొంత కాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించారు.వారిది పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు ఇబ్బందిగా ఉండడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే అంత్యక్రియల కొరకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# జర్మనీ యువతిపై గ్యాంగ్ రేప్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

నాగర్ కర్నూల్ వివాహిత సామూహిక అత్యాచార ఘటన మరవక ముందే హైదరాబాద్ నగరంలో మరో దారుణం వెలుగు చూసింది. ఓ విదేశీ యువతిపై కొందరు యవకులు గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. పహాడీషరీఫ్ పీఎస్ పరిధిలో సోమవారం (మార్చి 31) రాత్రి ఈ దారుణం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జర్మనీకి చెందిన ఓ యువతి నగరాన్ని సందర్శించేందుకు ఇటీవల హైదరాబాద్ వచ్చింది. మీర్‌పేట మంద మల్లమ్మ సెంటర్ వద్ద గతరాత్రి ఒంటిరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుంది. ఆమెను చూసిన కొందరు కామాంధులు.. తాము లిఫ్ట్ ఇస్తామని యవతిని నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు కారులో ఎక్కింది. అనంతరం ఆమెను పహడీ షరీఫ్ శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. కారులోనే యువకులు ఒక్కొక్కరు వంతులవారీగా బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. మొత్తం ముగ్గురు యువకులు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం ఘటన జరిగిన నిర్మానుష్య ప్రాంతంలోనే ఆమెను వదిలేసి పరారయ్యారు. ఘటన జరిగిన కాసేపటికి తేరుకున్న యువతి.. నేరు పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. జరిగిన విషయాన్ని చెప్పి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. రెండు బృందాలుగా విడిపోయి నిందితుల కోసం గాలిస్తున్నారు.





# చలివేంద్రం ఏర్పాటు చేసిన అశ్వసేన యూత్

- ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు, విశాలభారతి:

అశ్వ సేన యూత్ వానర సేన యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. మండల పట్టణ కేంద్రంలో మంగళవారం అశ్వ సేన యూత్ వానర సేన యూత్ చలివేంద్రం ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు దాహార్తిని తీర్చే ఇలాంటి ప్రజా సేవ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన అశ్వసేన యూత్ వానర సేన యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు మాజీ ఎంపీపీలు మాజీ జడ్పీటీసీలు మాజీ సర్పంచులు అశ్వసేన యూత్ వానర సేన యూత్ పందుల స్వామి కురుమూర్తి దిలీప్ దొమ్మాటి గణేష్ పందుల నరసింహ తదితరులు పాల్గొన్నారు

# విధ్వంసమే కాంగ్రెస్ ఎజెండా

మొదటి పేజీ తరువాయి



అని భారాస రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం ఎక్స్ వేదికగా విమర్శించారు. ''పర్యావరణ పరిరక్షణంటూ పేదప్రజల ఇళ్లను బుల్డోజర్లతో కూలగొట్టించావ్. ఎండిన భూముల అభివృద్ధి పేరిట గిరిజన గూడేలపై పడ్డావ్. ఇప్పుడు నోరులేని జీవాలపైకి బుల్డోజర్లను వదులుతున్నావు. రేవంత్‌రెడ్డీ.. నువ్వు నడుపుతున్నది ప్రభుత్వాన్నా? బుల్డోజర్ కంపెనీనా? విధ్వంసమే నీ ఎజెండానా? నువ్వు ప్రజా ప్రతినిధివా? రియల్‌ఎస్టేట్ ఏజెంట్‌వా?'' అంటూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎంపై మండిపడ్డారు. 'హైడ్రా, మూసీ పేరుతో ప్రజల ఇళ్లు, హెచ్‌సీయూలో పక్షుల గూళ్లు, నోరున్న జనంపైకి, నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్, మూసీలో, హైడ్రాలో మూటల వేట, ఆఖరికి హెచ్‌సీయూలోనూ కాసుల వేట, అర్ధరాత్రి బుల్డోజర్ దెబ్బలకు వన్యప్రాణుల హాహాకారాలు, చదువులు చెప్పే చోట విధ్వంసం, విలువగల భూములపై వికృత క్రీడ, భావిభారత భవిష్యత్ విద్యార్థులతో ఆటలా?.. ఇది అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉన్న ఇందిరమ్మ రాజ్యం..జాగో తెలంగాణ జాగో!' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఒక్క రోజుల్లో 3.5 లక్షల కోట్లు గోవింద



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త ఆర్థిక సంవత్సరాన్ని భారీ నష్టాలతో ప్రారంభించాయి. ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్ లో అమ్మకాల ఒత్తిడితో సూచీలు వరుసగా రెండో సెషన్లోనూ క్షీణత నమోదు చేశాయి. ఈరోజు మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,390 పాయింట్లు లేదా 1.8 శాతం పతనమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 354 పాయింట్లు లేదా 1.5 శాతం పడిపోయింది. 2020 తర్వాత సెన్సెన్స్ కొత్త ఆర్థిక సంవత్సరం తొలిరోజు (ఏప్రిల్ 1) ఈ స్థాయిలో పతనం కావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. బీఎస్ఈలో లిస్ట్ అయిన కంపెనీల మార్కెట్ క్యాప్ ఈరోజు రూ. 3.23 లక్షల కోట్లు తగ్గి రూ. 409.64 లక్షల కోట్లకు దిగొచ్చింది. మంగళవారం ట్రేడింగ్ లో అయిల్ అండ్ గ్యాస్ మినహా, మిగతా అన్ని సెక్టార్లు నష్టాలను నమోదు చేశాయి. నిఫ్టీ బ్యాంక్, ఐటీ, రియల్టీ, ఫైనాన్షియల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు 2 నుంచి 3.5 శాతం వరకు తగ్గాయి.

**అమెరికా టారిఫ్‌ల భయం**

ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు విధించనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. రేపే దీనిపై స్పష్టత రానుంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఫారెన్ ఇన్వెస్టర్లు కూడా జగ్రత్తపడ్డారు. భారీగా అమ్మకాలు జరిపారు. ఫలితంగా సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. ట్రంప్ నిర్ణయాలతో అంతర్జాతీయ వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చుతుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆర్థిక వృద్ధి కూడా నెమ్మదించే పరిస్థితి నెలకొంది. ఏప్రిల్ 2న ఆయన ఎలాంటి ప్రకటనలు చేస్తారా? అని యావత్ ప్రపంచం ఉత్కంఠతో ఎదురుచూస్తోంది.

అమెరికా మార్కెట్ పైనే ఆధారపడే ఐటీ కంపెనీల షేర్లు ఈరోజు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. డిమాండ్ బలహీనంగా ఉండటంతో 5 శాతం వరకు క్షీణించాయి. మార్చి త్రైమాసికంలో ఐటీ సెక్టార్ స్టాక్స్ 15 శాతం పడిపోయాయి. ఫలితంగా నిఫ్టీ 50 సూచీ కూడా తగ్గింది. 2026 ఆర్థిక సంతవ్సరం ఐటీ కంపెనీల ఆదాయాలు నిరుత్సావాపరిచే అవకాశాలున్నయని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఐదు వారాల గరిష్టానికి చేరుకున్నాయి. దీంతో ద్రవ్యోల్బణ భయాలు పెరుగుతున్నాయి. బ్యారెల్ ధర 76.67 డాలర్లకు చేరింది. చమురు ధరలు పెరిగితే భారత ఆర్థిక లోటు ఇంకా పెరుగుతుంది. కార్పొరేట్ మార్జిన్లపై ప్రభావం పడుతుంది. సూచీలు క్రితం 8 సెషన్లలో 5.4 శాతం వృద్ధి నమోదు చేశాయి. దీంతో మదుపర్లు లాభాల స్వీకరణ కోసం అమ్మకాలు జరిపారు. సూచీలు పడిపోవడానికి ఇది కూడా ఓ కారణం. తక్కువ సమయంలోనే వాల్యూయేషన్ పెరగడంతో ఇన్వెస్టర్లు హెవీ వెయిట్ స్టాక్స్ ను విక్రయించి లాభాలు పొందారు.

# దుమ్ములేపిన పంజాబ్ బ్యాటర్లు

- లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం
- 16.2 ఓవర్లలోనే టార్గెట్ ఫినిష్



విశాలభారతి, స్పోర్ట్స్ బ్యూరో:

ఐపీఎల్ 2025 లో పంజాబ్ కింగ్స్ జోరు కొనసాగుతుంది. సూపర్ ఫామ్ కొనసాగిస్తూ టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. లక్నో వేదికగా ఏకనా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జయింట్స్ పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పంజాబ్ విజయంలో ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (69) కీలక పాత్ర పోషించాడు. శ్రేయాస్ అయ్యర్ (50), నెహ్యాల్ వధేరా (43) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 16.2 ఓవర్లలో 177 పరుగులు చేసి గెలిచింది. 172 పరుగుల ఒక మాదిరి టార్గెట్ తో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ తొలి ఓవర్లలోనే 12 పరుగులు రాబట్టి ఇన్నింగ్స్ ను దూకుడుగా మొదలు పెట్టింది. 8 పరుగులు చేసిన ప్రియాంశ ఆర్య.. భారీ షాట్ కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఈ దశలో శ్రేయాస్ అయ్యర్ తో జత కలిసిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ బౌండరీల వర్షం కురిపించాడు. పవర్ హిట్టింగ్ తో లక్నో బౌలర్లకు చుక్కలు చూపించాడు. సిమ్రాన్ సింగ్ ధాటికి పంజాబ్ పవరే ప్లే లోనే 62 పరుగులు జోడించింది. ఈ క్రమంలో 23 బంతుల్లోనే ఈ పంజాబ్ ఓపెనర్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

మరో ఎండ్ లో శ్రేయాస్ అయ్యర్ ఆచితూచి బ్యాటింగ్ చేస్తూ సిమ్రాన్ సింగ్ కు చక్కని సహకారం అందించాడు. 69 పరుగులు చేసి సింగ్ ఔటైనా శ్రేయాస్ అయ్యర్ (52) నెహ్యాల్ వధేరా (43) వేగంగా ఆడి మ్యాచ్ ను ఫినిష్ చేశారు. లక్నో బౌలర్లలో దిగ్వేశ్ కు 2 వికెట్లు దక్కాయి. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జయింట్స్ ఒక మాదిరి స్కోర్ కే పరిమితమైంది. పంజాబ్ బౌలర్లందరూ కట్టు దిట్టంగా బౌలింగ్ చేయడంతో లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. 44 పరుగులు చేసిన పూరన్ టాప్ స్కోరర్ గా నిలిచాడు. బదోని (32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్ సింగ్ 3 వికెట్లు పడగొట్టాడు. లాకీ ఫెర్గుసన్, మ్యాక్స్ వెల్, మార్కో జాన్సెన్, చాహల్ తలో వికెట్ తీసుకున్నారు.

# 5 రోజులు భారీ వర్షాలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో రాగల ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వచ్చే 5 రోజులపాటూ.. తెలంగాణ లోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ముఖ్యంగా బుధవారం, గురువారం ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాలైన నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్ లలో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు పడే సూచనలు ఉన్నాయి. ఈ గాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ వర్షాలకు కారణం భూ ఉపరితలం వేడెక్కడంతో పాటు దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి మధ్య మహారాష్ట్ర వరకు విస్తరించిన ఉపరితల చక్రవాత ఆవర్తనం (తుపాను లాంటిది), ద్రోణి ప్రభావం అని వాతావరణ శాఖ వివరించింది. మరాఠ్వాడా, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన చక్రవాత ఆవర్తనం, మంగళవారం నుంచి మధ్య మహారాష్ట్ర పరిసరాల్లో కొనసాగుతోంది. అలాగే, దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి మధ్య మహారాష్ట్ర వరకు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ద్రోణి కూడా వర్షాలకు దోహదం చేస్తోంది. ఈ వాతావరణ వ్యవస్థల ప్రభావంతో తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వడగండ్ల వానలు కురిసే జిల్లాల్లో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వర్షాల వల్ల రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుంచి 4 డిగ్రీల మేర తగ్గే అవకాశం ఉందని, ఇది వేడి నుంచి కొంత ఉపశమనం కలిగిస్తుందని అధికారులు తెలిపారు. ఈ వర్షాలు రైతులకు పంటల పరిరక్షణలో సహాయపడినప్పటికీ, ఈదురు గాలులు, వడగండ్ల వానల వల్ల నష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే పరిస్థితి ఉంటుంది. బుధవారం నుంచి 5 రోజులపాటూ.. ఏపీ అంతటా మేఘాలు ఉంటాయి.



# సన్న రేషన్ బియ్యం పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**నర్సింహులుపేట, విశాలభారతి:** మండలంలోని పెద్ద నాగారం ఉమ్మడి గ్రామ పంచాయితీకి సంబంధించిన 16, 18 చౌకదారుల దుకాణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆరోగ్య ఆహార అవసరాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులకి సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రేషన్ షాపు డీలర్ బొబ్బ పద్మ మాట్లాడుతూ తమ పరిధిలోని షాప్ నెంబర్ 16 సుమారు 420 రేషన్ కార్డులకు సుమారు40 క్వింటాల రేషన్ బియ్యం మరియు షాపు నెంబర్ 18 సుమారు 260 రేషన్ కార్డులకు 15 క్వింటాల అందుబాటులో కలిగి ఉన్నాయని. కావున ప్రజలు సకాలంలో తమ లబ్ధిని పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అనిల్, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కిసాన్ సెల్ నాయకులు బొబ్బా అశోక్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులుసీతారాం నాయక్,రఫీ, వెంకట్ రెడ్డి,సోమలింగం వీరు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, గోపతాండ మాజీ ఉప సర్పంచ్ రాజేందర్ నాయక్, శంకర్ నాయక్, దోమల యాదగిరి గౌడ్ ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మండలంలో సన్న బియ్యం పంపిణీ

**నేరేడుచర్ల విశాలభారతి:** మండలంలో దర్శించర్ల గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమాజీజెడ్పిటిసి రాపోలు నరసయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావు,మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షులు పాండు నాయక్, రేషన్ డీలర్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, దర్శించర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదురి శంకర్ రెడ్డి



**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు 80 శాతం మంది ప్రజలకు ఆహార భద్రత కోసం దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఉగాది పండగ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులదరికి తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందేదని శాలిగౌరారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఉప్పలంచ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో విప్లవాత్మక నిర్ణయం చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వంకి ప్రతి ఒక్కరు కృతజ్ఞతతో ఉండాలని అన్నారు. గడిచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చామని,ఈ ఉగాది పండుగ రోజున సూర్యాపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని పేద,దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా సన్నం బియ్యం ఇస్తుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ రేషన్ కార్డు షాపులలో మరిన్ని నిత్యవసర సరుకులు కాంగ్రెసు ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేద ప్రజలందరు కడుపునిండా తినాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. పేద కుటుంబాలకు పోషకాహార భద్రత అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.గత ప్రభుత్వంలోని దొడ్డు బియ్యం పంపిణీలో చాలా అవకతవలు జరిగాయని,కావున దళారుల పాలు కాకుండా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. అధిక నాణ్యత కలిగిన సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజలకు మెరుగైన ఆహార పదార్థాలను అందించేందుకు చర్యలను ప్రభుత్వం తీసుకుంటుదన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ అరుణ్, ఉప్పలంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ రాజు,సాలయ్య, పోగుల రాంబాబు, కత్తుల పరమేష్, బొంగు కృష్ణమూర్తి, భూపతి మల్లేష్ ,కత్తుల జంపయ్య, భూపతి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ధ్యేయం

**తొర్రూరు, విశాలభారతి:** పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ధ్యేయం అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకంను ప్రజలకు అందించేందుకు నాంచారి మదూరు గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది.రైతుల కష్టానికి సరైన గౌరవం కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యం.ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నా వంతు కృషి చేస్తాను.అలాగే లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు కావాల్సిందిగా అధికారులను ఆదేశిస్తున్నాను. బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు సహించేది లేదు. ప్రజలే పథక విజయానికి వంతుగా ఉండాలి.అనంతరం ఎమ్మెల్యే గారు గ్రామ ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను ఆలకించి, పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,మండల నాయకులు,గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఇచ్చేది కేంద్రమే

- బిజెపి మాజీ మండల అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయ్ కుమార్



**నేరేడుచర్ల, విశాలభారతి:** సన్న బియ్యం పంపిణీలో కేంద్రానికి సంబంధమే లేనట్టుగా రాష్ట్ర ప్రభుత్వం మోడీ ఫోటోను ముద్రించకపోవడాన్ని, బిజెపి నేరేడుచర్ల మాజీ మండల అధ్యక్షులు విజయకుమార్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజలకు,రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం, 10000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవి. రైతుల వద్దనుండి సేకరించే బియ్యానికి, బియ్యం సంచులకి, సంచులను కుట్టేతాడుకి, రవాణా కి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుంది. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుంది.పేదలకు ఇచ్చే సన్నబియ్యానికి అయ్యే ఖర్చులో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 10 రూపాయలు మాత్రమే చెల్లిస్తుంది. మిగితా రూ. 40 కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అన్నారు.



# పేదల ఆకలి తీర్చడానికి సన్న బియ్యం పంపిణీ

- ఎమ్మెల్యే మందుల సామేలు

**శాలిగౌరారం,విశాలభారతి:** పేదల ఆకలి తీర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలోని మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యంతో బియ్యం వ్యాపారులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో అక్రమ బియ్యం దందాను అరికట్టవచ్చున్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి. యాదగిరి, డిప్యూటీ తహసిల్దార్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోడ అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మద్ది మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదగోని అంజయ్య, ఎర్ర సైదులు, రవీందర్ రెడ్డి, బొంగు కృష్ణమూర్తి,శ్రీధర్, మజ్జు,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులకు కష్టాలు

**తొర్రూరు, విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు యాబైవేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి లు డిమాండ్ చేశారు. తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామం కస్నా తండాలో నీళ్ళు లేక పంటలు ఎండిపోయిన పంటపోలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది అని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు ఒకవైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటివనరు అని ఎమ్మెల్యే అవగాహనా రాహిత్యం , చేతకాని తనం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు.శాసన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి,రైతుల సమస్యల గురించి మాట్లాడ లేదన ఎద్దేవా చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత డబ్బులు చెల్లించి ఆదుకోవాలని అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు రంగు రాములు,కొలుపుల శంకర్, పల్లె కుమార్ , రచ్చ కుమార్,భాగాల నవీన్ రెడ్డి, బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్, నూనె అనిల్,బి సుధాకర్,కాగు నవీన్, విష్ణు, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్,గంధం రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**దేవరుప్పల, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని దేవరుప్పుల మండలం, నీర్మాల గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల ఉప తహసిల్దార్ లచ్చునాయక్, ఎస్సి,ఎస్టీ,బిసి మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు,భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార,మండల మహిళా అధ్యక్షురాలు బోగాల మాలతి రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు,యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ

- పొనుగోడు గ్రామంలోని రేషన్ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆశరమేష్

**గరిడేపల్లి, విశాలభారతి:** నూతన అధ్యయనానికి శ్రీకారం చుట్టిన నాయకులు తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల & పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశానుసారం బడుగు బలహీన వర్గాలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పొనుగోడు గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొనుగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేలపట్ల వెంకటేశ్వర్లు, వనపర్తి గురవయ్య, కటికం గోపయ్య, నందిపాటి నరేష్ , మంగ ప్రభాకర్, చామకూరి గురుస్వామి మహిళలు పాల్గొన్నారు.





# బిజెపిలో చేరిన ఆయా పార్టీల నాయకులు

**దేవరుప్పల, విశాలభారతి:** బిజెపి దేవరుప్పుల మండల అధ్యక్షుడు పెద్ద గౌని రాజు అధ్యక్షతన జరిగిన బీజేపీ సమావేశంలో దేవరుప్పుల మండలం,చిప్పరాళ్ళ బండ తండాకు చెందిన ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు బిజెపిలో చేరగా వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్. ఈ సందర్భంగా దుబ్బ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ దేశం ప్రగతి పదంపై పరుగులు పెట్టిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ గారి పాలన బిజెపి సిద్ధాంతాలు నచ్చి పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరుతున్నారని తెలియజేశారు.పార్టీలో చేరిన వారు జరుపుల నర్సింహా, దారావత్ శ్రీనివాస్, దాసర్ల రాజ్ కుమార్, దరావత్ సురేందర్, దరావత్ రవి, దాసర్ల కిష్టయ్యా, దాసర్ల, నాగయ్య, దాసర్ల వెంకన్న, జరుపుల దేవా నాయక్, జరుపుల చంద్రు, దారావత్ నరసింహ, భూక్యా రవీందర్, దాసర్ల కనకయ్య,తదితరులు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కాసాని సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అజయ్ , మండల ఉపాధ్యక్షులు భాస్కర్, మహేష్, యువమోర్చా నాయకులు కరుణాకర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
02.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



# భద్రతా దళాల చేతిలో హతమైన మావోయిస్టు అగ్రనేత



**దేవరుప్పుల, విశాలభారతి:**

ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు ,మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి.ఈ కాల్పుల్లో కొందరు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో మావోయిస్టు అగ్రనేత గుమ్మడవెల్లి రేణుక అలియాస్ భాను ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఆమెపై రూ.45లక్షలు రివార్డు(ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం 25లక్షలు, తెలంగాణ ప్రభుత్వం 20లక్షలు) ఉందని తెలిపారు. మావోయిస్టు అగ్రనేత రేణుక అలియాస్ భాను ఎల్ఎల్బి చదివి తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ అటు మహిళా సంఘంలో పనిచేస్తూ అప్పటి,ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలిపిరి దాడి అనంతరం రేణుక చైతే మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెల్లి ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకుందని,ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి ఎన్కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరీనీగా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ నంబర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లిన రేణుక తండ్రి సోమయ్య ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ చేశారు. తనకు ఇద్దరు సోదరులు ఉన్నారు.ఒక సోదరుడు గుమ్మడవెళ్ళి వెళ్లి రాజశేఖర్ న్యాయవాదిగా పని చేస్తూ ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా కొనసాగుతున్నట్టు సమాచారం.మరొక సోదరుడు గుమ్మడవెళ్ళి వెంకట కిషన్ ప్రసాద్ పూసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బిబిసి(తెలుగు)లో జర్నలిస్టుగా పని చేస్తున్నట్టు సమాచారం.గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసే అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయిలొంగిపోయినట్లు తెలిసింది. కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం.విప్లవాల ఖిల్లాగా పేరుంది. రేణుక మరణంతో కడవెండి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు.కడవెండి గ్రామం నుంచి రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదులోని నాగారంలో ఉంటున్నట్టు సమాచారం. తన మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి ఛత్తీస్ ఘడ్ వెళ్తున్నట్టు తెలిసింది.వీళ్ళ కుటుంబం ఆదర్శ బావాలు గల కుటుంబంగా పేరుంది.వీరి మేనమామ సైతం రవి అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తుంది. వీడ్కోలు అంత క్రియలు 24 2025 బుధవారం ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని, వారి కుటుంబ సభ్యులు గుమ్మడవెల్లి సోమయ్య, గుమ్మడి లక్ష్మి నరసయ్య తెలిపారు.

## బాధిత కుటుంబాని పరామర్శించిన మేరు సంఘం



**జనగాం, విశాలభారతి:**

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జనగామ జిల్లా మేరు సంఘం కమిటీ సభ్యులు వర్ధన్నపేట వాస్తవ్యులు ఇప్పగూడెం గ్రామానికి చెందిన సోమ రమేష్ గారు అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహానికి పూలదండ వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మేరు సంఘం కమిటీ, మండల కమిటీ సభ్యులు, కుల పెద్దలు తదితరులు పాల్గొంటున్నారు.

# ప్రజాపాలనలో పేదలకు సన్న బియ్యం

- ఇది ప్రజాపాలకు నిదర్శనం
- ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా అందించాలని గొప్ప ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేస్తున్నారని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ, జయప్రకాష్ నారాయణ నగర్, కాలనీలలో రేషన్ దుకాణలలో స్థానిక నాయకులతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఉగాది పర్వదినాన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ విషయమన్నారు.దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పనిచేస్తున్నామని,ఈ పథకం ద్వారా తెలంగాణలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందన్నారు.ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అన్ని నెరవేరుస్తున్నామన్నారు.రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య గౌడ్,తిమ్మరాజు,శ్రీను, వెంకటేష్ గౌడ్,నరేష్ నాయక్, జ్యోతి,రాణి,వెంకటేష్,రాజు గౌడ్,విజయ్, శ్రీనివాస్, తిరుపతి,రాజేష్,పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం

**కోదాడ, విశాలభారతి:**

రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమని సీతానగరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లపు సతీష్ అన్నారు. మంగళవారం సీతానగరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల అబిష్టానికి అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన సాగిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే, ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవతో ప్రజలందరికీ సన్న బియ్యం చేరువయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో సీతానగరం గ్రామం స్పెషల్ ఆఫీసర్ బి మమత, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవిత, డీలర్ కొల్లు శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ సియు భూములను అమ్మడం అంటే విద్యార్థుల జీవితాలను అమ్మడమే

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్

**పాలకీడు, విశాలభారతి:**

మంగళవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టడం చాలా దుర్మార్గం అని అన్నారు. భావితరాల విద్యార్థులకు ఈ నిర్ణయంతో వాళ్లు అక్కడ ఆశ్రమం కోల్పోతారు. వాళ్ల చదువులను కోల్పోతారు. విద్యార్థులు చాలా ప్రశాంతత వాతావరణంలో ఉండి చదువుకొనే యూనివర్సిటీ భూములను కాంగ్రెస్ పార్టీ అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మా యూనివర్సిటీ భూములను అమ్మొద్దు, భావితరాల విద్యార్థుల బతుకులను చీకటిమయం చేయొద్దు అని చెప్పి, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అడ్డుకునే యత్నం చేస్తే వాళ్ళను దయనీయంగా పోలీసులతో అరెస్టులు చేయించి, మహిళలని కూడా చూడకుండా ,విద్యార్థుల మీద దాడులు చేసి, వాళ్లను పోలీస్ స్టేషన్ కు తీసుకుపోయి నిర్బంధించడం చాలా దుర్మార్గం. దీనిని మా బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన ఈ 400 ఎకరాల భూములను అమ్మకుండా హైకోర్టు నుంచి గాని,సుప్రీం కోర్టు నుండి గాని, స్టేలు తీసుకువచ్చి భావితరాల విద్యార్థుల జీవితాలను చీకటిమయం కాకుండా బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుంటుంది అని అన్నారు. కార్యక్రమంలో హనుమంతు, వీరబాబు , సుదర్శన్, విజయ్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీ కి చెందిన మెట్ట భాగ్యమ్మకి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన రూ.60 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి గాంధీ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసానిస్తుందని తెలిపారు.పేద, మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని అందులో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానన్నారు. మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,గణేష్ ముదిరాజు,నాయినేనీ చంద్రకాంత్ రావు, మారబోయిన రాజు యాదవ్,హరినాథ్,పురెందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేలు

**అడ్డగూడూరు, విశాలభారతి:**

పేదలకు పౌష్టిక ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మందుల సామేలు అన్నారు. మండల కేంద్రంలో మర్రిగడ్డ చౌక ధరల దుకాణం 1 లో తెల్ల రేషన్ కార్డుదారులకు తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు మంగళవారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు గల కుటుంబాలకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలనే సదుద్దేశంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి పేదవాడికి ఇక సన్న బియ్యం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరులో లాంఛనంగా ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి**

నిరుపేదల కోసం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని నాయికోటి బస్తి రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయించకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం లబ్ధిదారులు, రేషన్ డీలర్లు ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రంగారావు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, పాల్గొన్నారు.




## పేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ఒక వరం

- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా

**ఎల్బీనగర్,విశాలభారతి:**

జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు మన్సూరాబాద్ చౌరస్తా, మధురానగర్ కాలనీ రేషన్ షాపులలోని తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కరోనా సమయం నాటి నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెల్ల రేషన్ కార్డు గల కుటుంబాలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం ప్రజలకు ఒక వరం లాంటిదని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు సంబంధించి ఒక్కో వ్యక్తికి 6 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, డీలర్లు సన్న బియ్యం పంపిణీ విషయంలో ఏమైనా అక్రమాలు చేసిన, ప్రజలను ఇబ్బందులు పెట్టిన మా దృష్టికి తీసుకురావాలని వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల హరీష్ రెడ్డి, రంగారెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
02.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం.. అధ్యక్షునిగా నాయికోటి బోజయ్య గెలుపు

- ఓడిన రేషన్ డీలర్ల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నాయికోటి రాజు
- బోజయ్యను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- శుభాకాంక్షలు తెలిపిన సంఘం పెద్దలు, సభ్యులు

**పటాన్ చెరు,విశాలభారతి**

పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం ఎన్నికల్లో పటాన్ చెరు పట్టణానికి చెందిన నాయికోటి బోజయ్య విజయం సాధించారు. పటాన్ చెరు పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. సంఘంలో మొత్తం 433 ఓట్లు ఉన్నాయి. జరిగిన ఎన్నికల్లో 412 ఓట్లు పోలైతే.. నోటాకు 2 ఓట్లు వచ్చాయి, 2 ఓట్లు చెల్లలేదు. ఇందులో నాయికోటి రాజుకు 201రాగా, నాయికోటి భోజయ్య 207 ఓట్లను సాధించి 6 ఓట్ల మెజారిటీతో పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా గెలుపొందారు. సంఘం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా నాయికోటి బోజయ్య ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బోజయ్యను అభినందించి, శాలువతో సత్కరించారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఎం.సపాన దేవ్, శంకర్ యాదవ్, కాంగ్రెస్ యువనేత ఆదిత్య రెడ్డి, కే.రామచంద్రారెడ్డితో పాటు వివిధ పార్టీలకు చెందిన పట్టణ ప్రముఖులను నాయికోటి బోజయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన నాయికోటి బోజయ్య మాట్లాడుతూ సంఘం పెద్దలు, సభ్యుల సహకారంతో మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తనకు ఎన్నికల్లో సంఘం అధ్యక్షునిగా గెలిపించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం సభ్యులు, సంఘం పెద్దలు, మిత్రులు నాయికోటి బోజయ్యకు శుభాకాంక్షలు తెలిపి, శాలువలను కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నేతలు ఉప్పరి నర్సింలు, నాయికోటి జీతయ్య, మనం పత్రిక ఎడిటర్ ఉప్పరి రమేష్, యాదయ్య నర్ర బిక్షపతి, బుచ్చయ్య, కాసాల శంకర్, గాదె సుధాకర్, మహేష్, సింహ, నర్ర రామారావు, పవన్, బాయికాడి పెంటయ్య, రాజేష్, జగదీష్ మేకల శివ కుమార్, నర్సింగ్ రావు, భార్గవ్ (బంటి) తదితరులు పాల్గొన్నారు.

### సన్నబియ్యం పథకానికి ఎంతో ఆదరణ



**ఎల్బీనగర్ , విశాలభారతి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ లభిస్తుందని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని రాజీవ్ శెట్టి నగర్ నందనవనంలో చౌక ధరల దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టుడుకుతున్న యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్

- సీపీఐ(ఎం) నాయకులపై పోలీసుల అక్రమ దాడులు
- సీపీఐ(ఎం) నాయకుల అరెస్టు
- స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో అట్టుడుకుతున్న యూనివర్సిటి ఆఫ్ హైదరాబాద్
- అన్ని యూనివర్సిటీ కార్యకలాపాల స్తంభన
- పోలీసులను వెంటనే బయటకు పంపించాలని, వేలాన్ని ఆపాలని డిమాండ్









**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

విద్యార్థులపై పోలీసుల ఉక్కుపాదానికి వ్యతిరేకంగా మరియు పోలీసు రిమాండులో ఉన్న విద్యార్థులను విడిచిపెట్టి, భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ హెచ్ సీ యూ ముందు ధర్నాకు పిలుపునిచ్చిన సీపీఐ( ఎం) నాయకులపై పోలీసులు అతి దారుణంగా ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడమే లాఠీ ఛార్జీ చేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడమే కాకుండా, ప్రశ్నించినవారికి మద్దతు పలికిన వారికి సైతం దాడులు తప్పడం లేదు. రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం పేరుతో నిజంగానే ఒక అప్రకటిత ఎమర్జెన్సీ ని తెలంగాణ రాష్ట్రంలో విధించి నిరసన చేసే వారందరిపైన ఉక్కుపాదం మోపుతున్నాడు. నిన్న హెచ్ సీ యూ రిజిస్ట్రార్ సర్వే జరగలేదంటూ చేసిన ప్రకటనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం అన్నివైపుల నిరసనలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నది. మరో వైపు స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో 1500 పైగా విద్యార్థులు యూనివర్సిటీని స్తంభింప చేశారు. పోలీసులను క్యాంపస్ నుంచి వెంటనే పంపించి వేయాలని, భూములను యూనివర్సిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని , రిమాండ్ లో విద్యార్తులను విడిచి పెట్టాలని క్యాంపస్ అట్టుడికిపోతోంది.




## విత్తనాల పండుగ పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్,విశాలభారతి:**

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్‌సీజీఆర్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ నిర్వహిస్తున్న తెలంగాణ తొలి విత్తనాల పండుగ ఇన్విటేషన్ పోస్టర్ని మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో లాంఛనంగా విడుదల చేశారు. విత్తన స్వేచ్ఛ, విత్తనాలపై పట్టు, అజమాయిషీ రైతుకే ఉండేలా పూర్వవైభవాన్ని తిరిగి తీసుకు రావడానికి యేటా విత్తనాల పండుగ జరుగాలని పలువురు వ్యవసాయ నిపుణులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సేంద్రియసజ పంటల నిపుణుడు జి. కృష్ణ ప్రసాద్, సహజ సమృద్ధ అధ్యక్షులు పాల్గొన్నారు. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. మన పూర్వీకుల విత్తన సంపదని తిరిగి తీసుకువచ్చే బాధ్యత మనందరి పైన ఉందని చెప్పుకొచ్చారు. కర్ణాటక, తమిళనాడులో ఉన్నట్టుగానే తెలంగాణలో కూడా వైవిధ్యభరితమైన విత్తన సంపద ఉన్నదని, అది మీడియా మిత్రుల సహకారంతో రైతు సమాజంలోకి ప్రాచుర్యం పొందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ తొలి తెలంగాణ విత్తన పండుగ ఏప్రిల్ 4,5,6 తేదీల్లో ద ఎర్త్ సెంటర్, అన్మాస్పల్లి గ్రామం, కడ్తాల్ మండలంలో జరుగనుంది. కార్యక్రమంలో డా దొంతి నరసింహారెడ్డి, పబ్లిక్ పాలసీ ఎక్స్పర్ట్, దిలీప్ రెడ్డి ఎక్స్ ఆర్టిఐ కమిషనర్ డా తులసీరావు, బయోడైవర్సిటీ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వవిద్యాలయ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి

- జేఎన్ టీయూహెచ్ విద్యార్థి సంఘాల నేత
- తెలంగాణ అల్ యూనివర్సిటీస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయానికి సంబంధించిన 400ఎకరాల భూమి అమ్మకాన్ని వెంటనే ఆపాలని జేఎన్ టీయూహెచ్ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ డిమాండ్ చేశారు. జగన్ మాట్లాడుతూ ప్రజ ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములను విద్యార్థుల అవసరాలకు, భవిష్యత్ కి కృషి చేయాలని అన్నారు. కానీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చేస్తున్నా ప్రయతనాన్ని విరామించుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. వేలం ఆపాలని పోరాటం చేస్తున్నా విద్యార్థి సంఘాల విద్యార్థులను అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు, వృక్ష సంపాదను కాపాడాలని, హెచ్ సియులోఅర్థరాత్రి కూడా బుల్డజర్లతో చెట్లను కూల్చడం వల్ల అక్కడి నెమల్ల అర్థనాదలు హృదయపూర్వకంగా ఉన్నాయన్నారు. పర్యావరణ విధ్వంసన్ని వెంటనే అపి, హెచ్ సియు అటవీ సంపాదను, జీవవైవిద్యాన్ని కాపాడాలని అయన రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.




## పేద ప్రజల పక్షపాతి కాంగ్రేస్ ప్రభుత్వం

- ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రభుత్వ ఉద్దేశం
- చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో మంగళవారం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అబ్దుల్లాపూర్మెట్ మండల్ అనాజ్ పూర్ గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు.పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యూనివర్సిటీ భూముల వేలం పాట తక్షణమే నిలిపివేయాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి,విశాలభారతి:**

ఎచ్.సి.యు భూముల వేలం పాటుకు వ్యతిరేకంగా విద్యార్థులకు బిజెపి పార్టీ మద్దతు తెలపడంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ముందస్తులో భాగంగా కూకట్పల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ హెచ్ సి యు యూనివర్సిటీ భూములపై ప్రభుత్వానికి పెత్తనం ఎందని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడాన్ని ఆయన ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల నెరవేర్చకుండా ప్రభుత్వాన్ని భూములను అమ్మి సొమ్ము తీసుకోవడం పై ఆయన అగ్రహించారు. సెంటర్ యూనివర్సిటీ భూముల వేలాన్ని వెంటనే ఆపాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనివర్సిటీ భూములు అమ్మడం ద్వారా వేలాది వన్నె ప్రాణులను ప్రాణాలను కాంగ్రెస్ పార్టీ బలి తీసుకుంటుందన్నారు. ప్రకృతి సంపదను కొల్లగొట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. ఇకనైనా సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాలను ఆపకపోతే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పి పాతాళంలోకి తొక్కేస్తారని ఆయన హెచ్చరించారు.

## శ్రీలంక సెమినార్‌లో ప్రసంగించిన ఎం.మాధవి

**విశాలభారతి, ఓయూ:**



ఉస్మానియా విశ్వవిద్యాలయం, జంతు శాస్త్ర విభాగం మాజీ హెడ్ ప్రొఫెసర్. ఎం. మాధవి, శ్రీలంకలో మార్చి 27 ,28 తేదీల్లో నిర్వహించిన "మూడో అంతర్జాతీయ సదస్సు అడ్వాన్స్డ్ మెటీరియల్స్ ఫర్ క్లీన్ ఎనర్జీ అండ్ హెల్త్ అప్లికేషన్స్" లో ప్రత్యేక ఉపన్యాసాన్ని ఇచ్చారు. ఈ సదస్సును యూనివర్సిటీ ఆఫ్ జాఫ్నా, వెస్ట్రన్ నార్వే యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్, నార్వే సంయుక్తంగా నిర్వహించాయి. ప్రొఫెసర్. ఎం .మాధవి "గ్రీన్ సింథసైజ్డ్ సిల్వర్ నానోపార్టికల్స్ మొక్కల మిశ్రమాలు పర్యావరణానికి అనుకూలమైన లార్విసైడ్స్" అనే అంశంపై అనే ప్రసంగించారు.ఈ ప్రసంగం అక్కడి ప్రముఖ పరిశోధకులచే ఎంతో ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా, నిర్వాహకులు ప్రొ.ఎం.మాధవికి ప్రత్యేకంగా సత్కరించారు.ఓయూ అంతర్జాతీయ వేదికలో, భారతదేశం వెలుపల ప్రతినిధ్యం వహించడం తాను ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు ప్రొ. ఎం.మాధవి పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆమె యూనివర్సిటీ ఆఫ్ జాఫ్నా ఉపకులపతి, వెస్ట్రన్ నార్వే యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ డైరెక్టర్ & డీన్ లతో విలువైన చర్చలు జరిపారు.అక్కడి జంతుశాస్త్ర విభాగాన్ని సందర్శించి, అక్కడి అధ్యాపకులతో సహకార పరిశోధన అవకాశాలను అన్వేషించారు.

## భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి

- బీఆర్ఎస్వి ఉద్యమ నాయకుడు అశ్వంత్ కుమార్

**కూకట్ పల్లి విశాలభారతి:**



ప్రభుత్వం ఆదాయం కోసం విధ్యార్థుల భవిష్యత్తు ఆగం చేయొద్దు హెచ్ సియు ప్రతిష్టను దెబ్బ తీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస బిఆర్ఎస్వి సీనియర్ నాయకుడు వి. అశ్వంత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్సిటీ భూములను అమ్మలనుకోవడం దుర్మార్గం చర్యమని వెంటనే భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలన్నారు.ప్రభుత్వ నిర్ణయంతో హెచ్ సీయూ యూనివర్సిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. 400 ఎకరాల భూములను వేలం వేయాలని ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
02.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## హెచ్ సీ యు భూములు కాపాడుకుందాం

**సికింద్రాబాద్, విశాలభారతి:**

హెచ్ సీయు భూములు కాపాడుకుందామని బీజేవైఎం బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షుడు లడ్డు అన్నారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించుకుందామని కమిషన్లకు అలవాటు పడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో గల 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మకాని పెట్టడాని వెంటనే నిలిపివేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా నిన్న రాత్రి విద్యార్థుల పైన జరిగిన దాడికి నిరసనగా సెంట్రల్ యూనివర్సిటీ భూముల వద్దకు ఎమ్మెల్యే లతో కలిసి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాసం వెంకటేశ్వర్లు నల్లకుంట బీజేపీ కార్పొరేటర్ అమృత ని, బీజేవైఎం నాయకులు శివాజీ యాదవ్ ని అరెస్ట్ చేసి బండ్లగూడ పోలీస్ స్టేషన్ కి తరలించారు.



## సన్నబియ్యం పంపిణితో పేదలకు
# ఆర్థిక లబ్ధి చేకూరుతుంది

- **సంక్షేమం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదే**
- **సన్న బియ్యం పంపిణిని ప్రారంభించిన బండిరమేష్**

**కూకట్ పల్లి,విశాలభారతి:**

ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టే పథకమైన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు నాయకులపై ఉందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పార్టీకార్యకర్తలతో ఆనందోత్సాహాల మధ్య మూసాపేట యాదవ బస్తీలో డీలర్ కర్క ప్రమీల షాప్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా పని అనుకుంటే సాధించి చూపెడతారని అందుకు నిదర్శనం ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అన్నారు. దేశంలో ముందుగా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ పథకం ద్వారా లక్షల మంది పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు.గతంలో లావు రకం బియ్యం లబ్ధిదారులు అమ్ముకునేవారని ప్రస్తుతం ఈ సన్న బియ్యం పంపిణీ ద్వారా అలాంటి పరిస్థితి ఏర్పడదన్నారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై అధికారులు ACSO కళ్యాణ్ కుమార్, D.T. శృతి, R. I. శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటయ్య, రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సంజీవరెడ్డి, మనోజ్, ఎ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, బి. బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, తూము సంతోష్ కుమార్,భాశెట్టి నర్సింగ్ రావు, ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల సుధాకర్, అంజిగౌడ్, చున్ను పాషా, కొండల్, కర్క నర్సింగ్ రావు పాల్గొన్నారు



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఆర్మూర్,విశాలభారతి:**

నవిపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని బినోల, నిజాంపూర్ గ్రామాల్లో మంగళ వారం వరి కోనుగోలు కేంద్రాలను ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మగ్గరి హన్మండ్లు మట్లాడుతు,రైతులు పండించిన వరి దాన్యాన్ని,తాలు తప్ప లేకుండా,కోనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ఎ గ్రేడ్ కురూ. 2320,బి గ్రేడ్ కు రూ.2300 రూపాయల మద్దతు ధరను పొందాలని, సూచించారు.దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్ని,ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కుడా ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నరు, ,వడ్లు కోనుగోలు చేసేటప్పుడు తుకం విషయంలో జగ్రాత్తాలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,ఉపాద్యక్షులు ఖాజా ఆశమెద్దిన్,విజయ్,ప్రదిప్ రావు,గంగాదర్, బాలు చందర్,రైతులు పోశేట్టి,మురళీ,రమేష్,పోతన్న,ముషిర్,దేవేందర్,మహేందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

- **తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**సూర్యాపేట,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపతుడున్న పథకం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ పేదప్రజలకు వరమని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట మండలం తాళ్ల కాంపాండ్ గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి నాయకత్వంలో జరిగిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామిలను 90 శాతం అమలు చేసిందని అన్నారు. గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక దివాళా తీసిందని, కెసిఆర్ ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేశారని, ప్రస్తుత ప్రభుత్వం నెలకు 6500 కోట్ల రూపాయలు అప్పు లకు వడ్డిలు కట్టడం జరుగుతుందని అన్నారు. అయినప్పటికీ ఎన్నికలలో వాగ్దానం చేసిన విధంగా 90 లక్షల రేషన్ కార్డు దారులకు, మూడు కోట్ల మంది ప్రజలకు సంవత్సరానికి పదివేల కోట్ల రూపాయల వ్యయంతో సన్నబియ్యం పంపిణీ చేపట్టడానికి సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పేద ప్రజలు ఆదరించాలని, అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, ధరావత్ వెంకన్న నాయక్, తండు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్, యాట ఉపేందర్, గ్రామ నాయకులు ముదిరెడ్డి చైతన్య రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాముల సైదులు, ఎన్ వెంకటరెడ్డి, పాముల మల్లేష్, నోముల నాగరాజు, ఎలుక సంతోష్, పల్స జానయ్య, చల్లా లింగారెడ్డి, చల్లా కృష్ణా రెడ్డి, బూర జానయ్య, శంకర్, వల్లమల్ల రాంబాబు ,డీలర్ గోర్ల గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం..
# అధ్యక్షునిగా నాయికోటి బోజయ్య గెలుపు

- **ఓడిన రేషన్ డీలర్ల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నాయికోటి రాజు**
- **బోజయ్యను అభినందించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**
- **శుభాకాంక్షలు తెలిపిన సంఘం పెద్దలు, సభ్యులు**

**పటాన్ చెరు,విశాలభారతి**

పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం ఎన్నికల్లో పటాన్ చెరు పట్టణానికి చెందిన నాయికోటి బోజయ్య విజయం సాధించారు. పటాన్ చెరు పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. సంఘంలో మొత్తం 433 ఓట్లు ఉన్నాయి. జరిగిన ఎన్నికల్లో 412 ఓట్లు పోలైతే..నోటాకు 2 ఓట్లు వచ్చాయి, 2 ఓట్లు చెల్లలేదు. ఇందులో నాయికోటి రాజుకు 201రాగా, నాయికోటి భోజయ్య 207 ఓట్లను సాధించి 6 ఓట్ల మెజారిటీతో పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా గెలుపొందారు. సంఘం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా నాయికోటి బోజయ్య ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బోజయ్యను అభినందించి, శాలువతో సత్కరించారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఎం.సపాన దేవ్, శంకర్ యాదవ్, కాంగ్రెస్ యువనేత ఆదిత్య రెడ్డి, కే.రామచంద్రారెడ్డి తో పాటు వివిధ పార్టీలకు చెందిన పట్టణ ప్రముఖులను నాయికోటి బోజయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన నాయికోటి బోజయ్య మాట్లాడుతూ సంఘం పెద్దలు, సభ్యుల సహకారంతో మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తనకు ఎన్నికల్లో సంఘం అధ్యక్షునిగా గెలిపించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం సభ్యులు, సంఘం పెద్దలు, మిత్రులు నాయికోటి బోజయ్యకు శుభాకాంక్షలు తెలిపి, శాలువలను కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నేతలు ఉప్పరి నర్సింలు, నాయికోటి జీతయ్య, మనం పత్రిక ఎడిటర్ ఉప్పరి రమేష్, యాదయ్య నర్ర బిక్షపతి, బుచ్చయ్య, కాసాల శంకర్, గాదె సుధాకర్, మహేష్, సింహ, నర్ర రామారావు, పవన్, బాయికాడి పెంటయ్య, రాజేష్, జగదీష్ మేకల శివ కుమార్, నర్సింగ్ రావు, భార్గవ్ (బంటి) పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

**ఆర్మూర్,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని నందిపేట్ మండలంలోని మాయపూర్ గ్రామంలో మంగళవారం మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూడ వెంకటేష్ ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు ప్రజలు సన్న బియ్యం తినాలనేఉద్దేశంతో ప్రారంభించిందని తెలిపారు. అర్హులైన వారికి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేస్తారని వెల్లడించారు. రేషన్ షాప్ వద్ద లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవన్, సంజీవ్, కిష్టన్న, గంగాధర్, సాగర్, వినీత్, పాల్గొన్నారు.



## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**బాల్కొండ,విశాలభారతి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని భీమ్గల్ మండలంలోని మెండోర గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భీమ్గల్ పట్టణ అధ్యక్షుడు జె.జె నర్సయ్య,డిసిసి ప్రధాన కార్యదర్శి కుంట రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగ డిసిసి ప్రధాన కార్యదర్శి కుంట రమేష్ మాట్లాడుతూ- - -ఉచితంగా సన్న బియ్యంతో ప్రతి పేదవాడి కడుపు నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ ఆశయ మని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని,రాబోయే రోజుల్లో అనేక రకాలైన సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సప్పల సత్యనారాయణ,బిషాత్ లింబాద్రి ,శేరి లిమ్మన్న,కంఠం సత్యం,ఖదీర్,పల్లె రెడ్డి,వడ్డే భూమేష్,ముసలి ఎర్రన్న, నహీం, సురేష్,జావిద్,గంగాధర్, చిన్నయ్య,రేషన్ డీలర్ గుడిసె సాయిబాబా,తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముచ్కూర్ గ్రామస్తులు

**బాల్కొండ,విశాలభారతి:**

భీమ్గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ సొసైటి డైరెక్టర్ శ్రీధర్ గౌడ్,నాయకులు చిన్న కిష్టాగౌడ్,జనార్ధన్ గౌడ్,లింగా గౌడ్,నాగేష్ మంగళ వారం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఎటువంటి అవినీతి లేకుండా ప్రజల కొరకు పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చేరినవారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి,బిసి మండల అధ్యక్షుడు కోరాడి రాజు,ఎస్టి మండల అధ్యక్షుడు అనంతరావ్,బాల్కొండ యువజన అధ్యక్షుడు చరణ్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు బూరెడ్డి సంతోష్, కోరాడి లింబాద్రి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రంజాన్ పండుగలో పాల్గొన్న
# ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్

**బాల్కొండ,విశాలభారతి:**

రంజాన్ పండుగ సందర్భంగ బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మంగళవారం భీమ్గల్ కాంగ్రెస్ నాయకులు అంజుమ్, సదుల్లా,అలాగే యవనాయడు దనిష్ ఇంటికి వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు వారి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం వారి ఇంట్లోనే ఇంచార్జ్ సునీల్ అల్పాహారం సేవించారు.ఇంచార్జ్ సునీల్ తోపాటు మండల పార్టీ నాయకులు కూడా హాజరయ్యారు. పండగ వేళ ఆయన రావడం సంతోషకరంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

# సినిమా

బుధవారం, 02.04.2025 హైదరాబాద్







## ప్రభాస్‌తో రెండోసారి?

కల్కి 2898ఏడీ'లో కథానాయకుడు ప్రభాస్‌కు జోడీగా కనిపించి, ప్రేక్షకుల్ని మెప్పించింది బాలీవుడ్ భామ దిశా పటానీ. ఇప్పుడీ ఇద్దరూ మరోసారి జంటగా కనువిందు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామా సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. దీంట్లో ఇద్దరు నాయికలకు అవకాశముండగా.. ఓ పాత్ర కోసం ఇప్పటికే ఇమాన్విని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడా రెండో నాయిక పాత్ర కోసం దిశా పటానీని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై ఇప్పటికే చర్చలు మొదలైనట్లు ప్రచారం వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఇది ప్రభాస్ - దిశా పటానీ కలిసి చేయనున్న రెండో చిత్రమవుతుంది. దీని తర్వాత వీళ్లిద్దరూ మళ్లీ 'కల్కి 2898ఏడీ' సీక్వెల్‌లోనూ సందడి చేసే అవకాశముంది.



## రెండు నిమిషాల సన్నివేశాలను తొలగించాం

మలయాళ కథానాయకుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎల్2: ఎంపురాన్'. గతంలో విడుదలైన 'లూసిఫర్'కు సీక్వెల్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించారు. ఇటీవలే విడుదలైన ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమాలో రెండు నిమిషాలకు పైగా నిడివిగల సన్నివేశాలను తొలగించినట్లు నిర్మాత ఆంటోని పెరుంబవూర్ మంగళవారం తెలిపారు. తాజాగా ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సినిమాను ఎడిట్ చేయాలని ఎవరైనా ఆదేశించారా? ఏదైనా రాజకీయ ఒత్తిడి కారణంగానా? అనే ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ... "ఈ సినిమాను ఎడిట్ చేయాలనేది చిత్రబృందం అంతా కలిసి తీసుకున్న నిర్ణయం. ఇందులో ఎవరి బలవంతం లేదు. ఎవరికీ భయపడాల్సిన పని లేదు. మనం సమాజంలో బతుకుతున్నాం. ఎవరి మనోభావాలు దెబ్బతీసేలా ఎప్పుడూ ఏం చేయాలనుకోలేదు. ఎవరైనా ఈ సినిమా పట్ల అసంతృప్తిగా ఉంటే దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత మా అందరిపై ఉంది" అని అన్నారాయన. భవిష్యత్తులో కూడా ఎవరైనా ఈ సినిమాపై అభ్యంతరం వ్యక్తం చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సినిమాలో దాదాపు రెండు నిమిషాల నిడివిగల దృశ్యాలను తొలగించారు. 'లూసిఫర్'కు మూడో సీక్వెల్ కూడా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



## 'ధమాకా' రిపీట్ కాకుంటే క్యూటీకి కష్టాలే..!

టాలీవుడ్‌లో రాఘవేంద్ర రావు కొత్త 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడినప్పటికీ లక్కీగా రవితేజకు జోడీగా 'ధమాకా' సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. శ్రీలీలకు ధమాకా కలిసి వచ్చింది. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆ సినిమాలో శ్రీలీల వేసిన డాన్స్‌కు మంచి మార్కులు పడ్డాయి. కమర్షియల్ హిట్ దక్కడంతో పాటు నటిగా, డాన్సర్‌గా, క్యూట్ లుక్స్‌తో మెప్పించడంతో శ్రీలీల ఒక్కసారిగా టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ అయింది. ధమాకా సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లో వరుస ఆఫర్లు దక్కించుకుంది. ఒకానొక సమయంలో శ్రీలీల చేతిలో అర డజను సినిమాలు ఉన్నాయి.వరుస సినిమాలు చేస్తున్న శ్రీలీల హిట్స్ కంటే ఎక్కువగా ఫ్లాప్స్‌ను మూట కట్టుకుంటుంది. ధమాక సినిమా తర్వాత శ్రీలీలకు సాలిడ్ సక్సెస్, కమర్షియల్ సూపర్ హిట్ లేదు. అయినా కూడా ఆఫర్లకు తక్కువ లేదు. ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుకు జోడీగా నటించే అవకాశాన్ని గుంటూరు కారం సినిమాతో సొంతం చేసుకుంది. ఆ సినిమా నిరాశ పరిచిన ఈమె మహేష్ బాబుతో చేసిన కుర్చీ మడత పెట్టి సాంగ్ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని శ్రీలీల చాలా ఆశలు పెట్టుకుంది. కానీ నిరాశే మిగిలింది. ఆ తర్వాత ఆమె నుంచి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూ వచ్చాయి. గత ఏడాది ఈమె నుంచి వచ్చిన గుంటూరు కారం అంతకు ముందు ఏడాది వచ్చిన స్కంద, ఆది కేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ సినిమాలు ఫ్లాప్ అయ్యాయి.పుష్ప 2 సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ద్వారా లక్కీగా బాలీవుడ్‌లోనూ ఈమెకు గుర్తింపు దక్కింది. ఆ గుర్తింపుతోనే బాలీవుడ్‌లో తాజాగా ఒక సినిమాకు సైన్ చేసింది. అనురాగ్ బసు దర్శకత్వంలో రూపొందుతున్న ఒక హిందీ సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా నటించబోతుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన సైతం వచ్చింది. ఇదే సమయంలో తమిళ్‌లోనూ ఈమె ఎంట్రీకి సిద్ధం అయింది. అమరన్ స్టార్ శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న క్రేజీ మూవీ 'పరాశక్తి' లో హీరోయిన్‌గా నటిస్తుంది. సుధ కొంగర దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాతో పాటు రవితేజ హీరోగా రూపొందుతున్న మాస్ జాతర సినిమాలోనూ శ్రీలీల నటిస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.